# తీరని రుణం.. రైతుల రణం

• తల్లడిల్లిన తాడ్వాయి



రైతులందరికీ రుణమాఫీ చేయాలని మంగళవారం కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో రాస్తారోకో చేస్తున్న రైతులు

• తాళం వేసిన తోటపల్లి




సిద్దిపేట జిల్లా తోటపల్లి ఇండియన్ బ్యాంకుకు తాళం వేసి ఆందోళన చేస్తున్న రైతులు

# సర్కారు ధోకాపై సమరం




**రుణమాఫీపై** ధోఖా చేసిన సర్కారుపై రైతులు సమరశంఖం పూరించారు. మూడు విడతల్లోనూ మాఫీ కాకపోవడంతో కడుపుమండి రోడ్డెక్కారు. ప్రభుత్వ రుణభంగాన్ని నిరసిస్తూ మంగళవారం రాష్ట్రమంతటా రణరంగమైంది. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్‌లో 44 జాతీయరహదారిపై, జగిత్యాల జిల్లా మెట్‌పల్లి 63వ జాతీయ రహదారిపై రైతులు బైఠాయించారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం కాప్రిలో, నిజామాబాద్ జిల్లా ఏర్గట్లలో, బోధన్ మండలం కల్దుర్కిలో, కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో అన్నదాతలు ఆందోళనలు నిర్వహించారు. బాన్సు వాడలో రుణమాఫీకాని రైతుల సంతకాలను సేకరించారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి, ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్‌లో,మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేటలోని రైతువేదిక వద్ద రైతులు వ్యవసాయ అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ ఏపీజీవీబీకి, సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లిలోని ఇండియన్ బ్యాంకుకు రైతులు తాళం వేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ తెలంగాణ గ్రామీణ బ్యాంకు వద్ద రైతులు పడిగాపులు కాశారు.నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ వ్యవసాయ శాఖ కార్యాలయం, వికారాబాద్ జిల్లా మైలార్‌దేవ్‌పల్లి ఏడీ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. కథలాపూర్‌లో జరిగిన ధర్నాలో మహిళలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఇదే ధర్నాలో ఏనుగు సాగర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్యాయత్నం చేశారు. ఎస్ఐ నవీన్‌కుమార్ అప్రమత్తమై రైతు చేతిలో నుంచి పురుగుల మందు డబ్బాను లాక్కెళ్లారు.

– నమస్తే తెలంగాణ, న్యూస్‌నెట్‌వర్క్

• బెజ్జంకి గర్జన



సిద్దిపేట జిల్లా బెజ్జంకిలో జిల్లా వ్యవసాయ అధికారి మహేశ్ వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

• పిడికెలెత్తిన కల్దుర్కి



నిజామాబాద్ జిల్లా కల్దుర్కిలో రుణమాఫీ కాలేదని నిరసన తెలుపుతున్న కర్షకులు

• మెట్టుదిగని మెట్‌పల్లి



జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద 63వ జాతీయ రహదారిపై బైఠాయించిన నిరసన తెలుపుతున్న రైతులు

• బాన్సువాడలో రచ్చబండ



అర్హులందరికీ రుణమాఫీ చేయాలని కామారెడ్డి జిల్లా బాన్సువాడలో రుణమాఫీకాని రైతుల నుంచి సంతకాలు సేకరిస్తున్న బీజేపీ నాయకులు

• మైలార్‌దేవ్‌పల్లిలో మాఫీ మోసం



వికారాబాద్‌లోనీ ఏడీ కార్యాలయం ఎదుట నిరసన చేపడుతున్న మైలార్‌దేవ్‌పల్లి రైతులు

• ఏవోతో వాగ్వాదం



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట రైతు వేదిక వద్ద ఏవోతో వాగ్వాదం చేస్తున్న రైతులు

• కథలాపూర్ కన్నెర్ర



2 లక్షల రుణమాఫీ చేయాలని జగిత్యాల జిల్లా కథలాపూర్‌లో జరిగిన ధర్నా వద్ద పురుగులమందు తాగే ప్రయత్నం చేస్తున్న రైతు సాగర్‌రెడ్డి

• ఖానాపూర్ కడుపుమంట



నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట బైఠాయించిన రైతులు

• ఇచ్చోడలో పడిగాపులు



ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ బ్యాంకు గేటు ఎదుట పడిగాపులు కాస్తున్న రైతులు

• షరతుల్లేని మాఫీ కావాలె




షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని నిజామాబాద్ జిల్లా ఏర్గట్లలో ధర్నా చేస్తున్న అన్నదాతలు





**ఏపీజీవీబీకి తాళం** | ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ ఏపీజీవీబీకి తాళం వేసి నిరసన తెలుపుతున్న రైతులు



**కదిలిన ఖమ్మం ఖిల్లా** | ఖమ్మం జిల్లా వేంసూరు మండలం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ప్రధాన రోడ్డుపై బైఠాయించిన రైతులు, నాయకులు

• సర్కారుపై సమరశంఖం



ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్‌లోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్యాంకు వద్దకు వెళ్తున్న రైతులు, నాయకులు

• మాఫీ మాకెందుకు కాలె



ఆదిలాబాద్ జిల్లాలోని బజార్‌హత్నూర్ రైతువేదికలో రుణమాఫీ గురించి అధికారులను నిలదీస్తున్న రైతులు

• రైతన్నకు తప్పని రణం



ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని కాప్రి ఎక్స్ రోడ్డు వద్ద రైతులను చెదరగొడుతున్న పోలీసులు